# అధికారం కోసం కాంగ్రెస్ ఆపద మొక్కులు

- యాభై ఏండ్లలో ఆ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకట్లోకే
- బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- కోదాడ పట్టణంలో ఎన్నికల ప్రచారం



ప్రచారంలో కోదాడ పట్టణ ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, నవంబర్ 24 : అధికారం కోసం డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆపద మొక్కులు మొక్కుతున్నదని.. నమ్మి ఓటేస్తే మోసపోయి గోస పడుతామని మళ్లీ చీకట్లోకే వెళ్తామని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చారు. కానీ వారు పదవులు అనుభవించారే తప్పా ఏనాడు ప్రజల బాగోగుల గురించి పట్టించుకోలేదన్నారు. 50 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఆ పార్టీకి ఓట్లు వేస్తే మళ్లీ పాత రోజులే పునరావృతం అవుతాయని తెలిపారు. అదే ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కొనసాగింపుగా ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు పెట్టుబడి సాయం పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు సీఎం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతామని.. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రైతులు, ప్రజలు తిరుగబడి రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కనిపిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌లో దళిత బంధు పథకంపై ఊసే లేదన్నారు. నియోజక వర్గ దళిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీశాలక్ష్మీ నారాయణ, వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మామధుసూధన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చందు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.






ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర, ఎంపీపీ జ్యోతీమధుబాబు



కోదాడరూరల్ : గుడిబండలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ చింతా కవితారెడ్డి



నడిగూడెం : రత్నవరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## సంక్షేమ సర్కారును కాపాడుకుందాం

- ఎంపీపీ చింతా కవితారెడ్డి

కోదాడ రూరల్, నవంబర్ 24 : రాష్ట్రంలోని ప్రతి గడకూ సంక్షేమం అందించిన బీఆర్ఎస్ సర్కారును కాపాడుకుందామని ఎంపీపీ చింతా కవితారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని గుడిబండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు రెట్టింపుతో మునుముందు పొందాలంటే ప్రజలు బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటే వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్ నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు సలీం, చిన్న రఫీ, నాగరాజు, అంబేద్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మరింత అభివృద్ధికి కారు గుర్తుకు ఓటేద్దాం

నడిగూడెం : మరింత అభివృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే బొల్ల మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే సతీమణి బొల్లం ఇందిర నడిగూడెం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు పాల్గొన్నారు.



మోతె : కూడలి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిలుకూరు : జెర్రిపోతులగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మునగాలలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య

## బీఆర్ఎస్‌లో చేరికలు

నడిగూడెం, నవంబర్ 24 : వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాల లింగయ్య, కుంభం సాయిలు, కళ్యాణ్, చెరుకుపల్లి వెంకన్నతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, దున్నా సుధాకర్, బొల్లం శ్రీను, దాసరి శ్రీను, మౌలానా, నక్క సైదులు, కాసాని వెంకటేశ్, శ్రీరాముల శేషు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై పోలీస్ కళాజాత

చిలుకూరు, నవంబర్ 24 : చిలుకూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బేతవోలు, పోలేనిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల నియమావళిపై పోలీసులు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ చల్లా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. అందుకు ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకోవాలని కోరారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



వల్లాపురంలో మాట్లాడుతున్న మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్

## బీఆర్ఎస్‌తోనే ముస్లింల జీవితాల్లో వెలుగులు

- మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్

నడిగూడెం, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే ముస్లింల జీవితాల్లో వెలుగులు నిండాయని ఆ పార్టీ మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురంలో ఇమామ్, మౌజన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు ఇమామ్, మౌజమ్‌లను విస్మరించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని గుర్తించి జీతభత్యాలను ఇచ్చి ఆదుకున్నట్లు చెప్పారు. మదర్సాలు, ఈద్గాలు, ఖబరస్థాన్‌లకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఎన్నో నిధులను కేటాయించి అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావునా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను మెజార్టీతో గెలపించాలని కోరారు. కార్యక్రమంలో మౌలానా, యాకూబ్‌సాబ్, సయ్యద్ హుస్సేన్, జానిబాబు, బుడే, మల్లన్న, మల్లన్న యువసేన నాయకులు మురళీకృష్ణ, వీరబాబు, వీరేశం, మురళీ పాల్గొన్నారు.

## అన్నదానం

కోదాడ రూరల్, నవంబర్ 24 : అన్నదానం మహాదానమని బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటసూర్యారెడ్డి అన్నారు. తన తండ్రి రామిరెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానంలో మాలధారులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, రంగారావు, రామారావు పాల్గొన్నారు.